

## జన్మభూమి - మా ఊరు

# ప్రతిజ్ఞ

నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే నా కర్తవ్యంగా స్వీకరిస్తున్నాను.
అందుకు అలుపులేని శ్రమ చేస్తాను.
సంక్షోభం నుంచి సమృద్ధి వైపు అడుగులు వేస్తాను.
స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం నేను త్రికరణశుద్ధిగా శ్రమిస్తాను.
పుట్టిన గడ్డకు సేవ చేసుకునే అవకాశంగా భావించి
'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో
ఉత్సాహంతో, ఉత్తేజంతో పనిచేస్తాను.
క్రమశిక్షణతో కఠోర శ్రమ చేస్తాను.
పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం, అశుభ్రతలపై
రాజీలేని పోరాటం చేసి గెలుపు సాధించి తీరతాను.
నా రాష్ట్రాన్ని కరువు రహిత, అవినీతి రహిత, ఆర్థిక అసమానతలు లేని రాష్ట్రంగా
తీర్చిదిద్దుకోవడానికి అహర్నిశలు ప్రయత్నిస్తాను.
కనిష్టంగా నగదు వినియోగించి, గరిష్టంగా ఆన్‌లైన్, మొబైల్ కరెన్సీ లావాదేవీలు జరుపుతూ
డిజిటల్ నగదు సమాజ స్థాపనకు కృషిచేస్తాను.
మనకున్న అపారమైన వనరులను సంపూర్ణంగా ఉపయోగించుకుని
స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించుకునేందుకు కృషి చేస్తాను.
భూమ్మీద పడే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి
భూగర్భ జలాన్ని పెంపొందించేందుకు పాటుపడతాను.
2016వ సంవత్సరంలో నాకు జరిగిన మేలుకు కృతజ్ఞతతో ఉంటాను.
ప్రకృతి, తల్లిదండ్రులు, జ్ఞాన ప్రదాతలు, సమాజం, ప్రభుత్వం.. ఈ ఐదింటి పట్ల నేను సర్వదా
కృతజ్ఞతాభావంతో వుంటాను.
నా గ్రామాన్ని / నా వార్డుని సమస్యలు లేని, సకల సదుపాయాలున్న
స్మార్టు గ్రామంగా / స్మార్టు వార్డుగా తీర్చిదిద్దుకుంటాను.
ఈ క్షణం నుంచి నా కర్తవ్య నిర్వహణకు అంకితమవుతాను.

**జై ఆంధ్రప్రదేశ్...జై జన్మభూమి..**